




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 09,2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## వరల్డ్ ఛాంపియన్

# భారత్



### టీ20 ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర.. న్యూజిలాండ్ పై అల్టిమేట్ విక్టరీ

### 2007, 2024 తర్వాత మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత్

### పొట్టి కప్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా టీమిండియా ప్రపంచ రికార్డు

### ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం

### బ్యాటింగ్‌లో సంజూ శాంసన్ (89), బౌలింగ్‌లో బుమ్రా (4/15) అద్భుత ప్రదర్శన

### అహ్మదాబాద్ వేదికగా 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసిన భారత్



టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా మరోసారి విశ్వరూపం చూపించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన తుది పోరులో న్యూజిలాండ్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయంతో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 2007, 2024 తర్వాత ఇది టీమిండియాకు మూడో టీ20 వరల్డ్ కప్ కావడం విశేషం. మూడు సార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలిజట్టుగా టీమిండియా రికార్డు నెలకొల్పింది. దాంతోపాటే, ఆతిథ్య జట్టు వరల్డ్ కప్ నెగ్గడం కూడా ఇదే తొలిసారి. అంతేకాదు, టీ20 ప్రపంచకప్ చరిత్రలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి, టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా టీమిండియా రికార్డులకెక్కింది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా ఫైనల్లో భారత్ ఏకంగా 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది. 256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత పేస్ దళపతి జస్ప్రీత్ బుమ్రా తన మ్యాజిక్ బౌలింగ్‌తో కివీస్ పతనాన్ని శాసించాడు. కేవలం 15 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్ (52), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (43) మాత్రమే పోరాడారు. వీరిద్దరూ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. ముఖ్యంగా డారిల్ మిచెల్ (17), ఫిన్ అలెన్ (9), రచిన్ రవీంద్ర (1) వంటి స్టార్ ప్లేయర్లు విఫలమవడంతో కివీస్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు పడగొట్టగా.. హార్దిక్, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ కేవలం 7.1 ఓవర్లలోనే 98 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అభిషేక్ శర్మ 21 బంతుల్లోనే 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అతడు కేవలం 18 బంతుల్లోనే 50 పరుగులు చేశాడు. ఈ మెగా టోర్నీలో ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (54)తో కలిసి సంజూ శాంసన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా శాంసన్ కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. 46 బంతుల్లో 5 ఫోర్లు, ఏకంగా 8 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. చివర్లో శివమ్ దూబే (26 నాటౌట్) ధాటిగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ డకౌట్ అయినా.. టీమిండియా సమిష్టి ప్రదర్శనతో మూడోసారి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.



## బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..

### తేల్చి చెప్పిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు

రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంకు ధారాదత్తం చేస్తున్నాయని ఆరోపణ

మధ్యప్రాచ్య ఉద్రిక్తతలతో దేశంలో చమురు కొరత రాదని భరోసా

మోదీ ప్రభుత్వం 47 దేశాల నుంచి చమురు కొనుగోలు చేస్తోందని వెల్లడి

# పాతబస్తీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం రేవంత్



### మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీకి ప్రణాళిక


3 నెలల్లో పురాతన భవనాల పునరుద్ధరణకు చర్యలు

శివరాంపల్లిలో బమ్రుఖునుద్దౌలా చెరువు ప్రారంభం

పాతబస్తీ మెట్రో పనులు త్వరలో ప్రారంభమవుతాయని స్పష్టం

హైదరాబాద్: పాతబస్తీ అనేది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉందని, అందుకే అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శివరాంపల్లిలో హైడ్రా పునరుజ్జీవం కల్పించిన చారిత్రక బమ్రుఖునుద్దౌలా చెరువును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పాతబస్తీ ప్రజలకు మంచి వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో చెరువును అభివృద్ధి చేశామని తెలిపారు. ఇది కేవలం చెరువు అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజలకు కాలుష్యరహిత వాతావరణం అందించే చర్య అని చెప్పారు. నిజాం కాలంలో గొలుసుకట్టు చెరువుల నిర్మాణం

(మిగతా 2వ పేజీలో)



## రూ.66 లక్షల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్తను చంపిన భార్య

ఖమ్మం ఆటో డ్రైవర్ రవి హత్య కేసును ఛేదించిన పోలీసులు

భార్య ప్రశాంతే సూత్రధారి అని విచారణలో వెల్లడి

రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు విఫలయత్నం

ప్రశాంతితో పాటు మరో నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు




## ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష ఉంటుంది: జాగృతి అధ్యక్షురాలు కవిత

పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని వ్యాఖ్య

మహిళలను ప్రతిరోజు గౌరవించాలన్న కవిత

మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమం లేదన్న కవిత



## రాజకీయాల్లోకి మహిళలు ముందుకు రావాలి

రాబోయే రోజుల్లో మహిళా రిజర్వేషన్ల అమలు

ఇప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలని కేటీఆర్ పిలుపు

ఆర్థిక స్వావలంబనతోనే మహిళలకు నిజమైన గౌరవం

బీఆర్ఎస్ హయాంలో స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్లు



## 2027 మార్చి నాటికి 4 కీలక ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్‌కు భారీ నిధులు

భూసేకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం హామీ

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

## -- బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షులు అంగోత్ కృష్ణ

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మహేశ్వరం మండల బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షులు ఆంగోత్ కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్త మిర్రర్ ప్రతినిధితో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని తెలిపారు. మన గ్రామ పంచాయతీల బలోపేతానికి గ్రామీణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడం. మౌలిక సదుపాయాల కల్పనకు రోడ్లు, చెరువులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం, జెల్ జీవన్ మిషన్ గ్రామంలోని ప్రతి ఇంటికి నల్లాల ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించడం, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామంలో పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం మరియు చెత్త నిర్వహణ, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పంచాయతీరాజ్ సంస్థల బలోపేతం, ప్రజాప్రతినిధులకు శిక్షణ, ప్రధాన మంత్రి గ్రామ సడక్ గ్రామీణ రోడ్ల అనుసంధానం, వైకుంఠ ధామాలు, ఇలా అనేక కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలను మరింతగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు



# రూ.66 లక్షల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్తను చంపిన భార్య

**ఖమ్మం ఆటో డ్రైవర్ రవి హత్య కేసును ఛేదించిన పోలీసులు**

**భార్య ప్రశాంతే సూత్రధారి అని విచారణలో వెల్లడి**

**రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు విఫలయత్నం**

**ప్రశాంతితో పాటు మరో నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**



ఖమ్మంలో సంచలనం సృష్టించిన ఆటో డ్రైవర్ చాగంటి రవి (52) హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. భర్త అనారోగ్యంతో చనిపోతాడని భావించిన భార్య అతడి పేరుపై రూ.66 లక్షలకు బీమా చేయించింది. ఆ తర్వాత ఆ డబ్బుల కోసం భర్తను దారుణంగా చంపించింది. ఈ కేసులో ఆమెతో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం నగరానికి చెందిన రవి మద్యానికి బానిసై కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతడి భార్య ప్రశాంతి.. భర్త ఎలాగూ చనిపోతాడనే ఆలోచనతో ఓ పథకం వేసింది. గత ఏడాది జులైలో తన బంధువు శ్రీనివాస్ సహాయంతో రవి పేరు మీద రూ.66 లక్షలకు ఇన్సూరెన్స్ పాలసీ చేయించింది. అయితే, నెలలు గడుస్తున్న కొద్దీ రవి ఆరోగ్యం మెరుగుపడటంతో ప్రశాంతిలో అసహనం పెరిగింది. బీమా డబ్బుల కోసం భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో శ్రీనివాస్‌తో పాటు జోగి రాజ్‌కుమార్, జోగి వెంకటేష్, జోగి రాంబాబులతో ఒప్పందం కుదుర్చుకుంది. హత్య చేస్తే వచ్చే బీమా డబ్బులో సగం ఇస్తానని వారికి ఆశ చూపింది. పథకం ప్రకారం ఈ నెల 2వ తేదీన రవికి ఫుల్లుగా మద్యం తాగించి వీవీ పాలెం శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. అనంతరం కారుతో ఢీకొట్టి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఈ ఘటనపై అనుమానంతో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు, సాంకేతిక ఆధారాల సాయంతో అసలు నిజాన్ని బయటపెట్టారు. ఈ హత్య కేసులో ప్రధాన సూత్రధారి అయిన ప్రశాంతితో పాటు మిగిలిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# 2027 మార్చి నాటికి 4 కీలక ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

**కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్‌కు భారీ నిధులు**

**భూసేకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం హామీ**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష**



హైదరాబాద్: పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే 30 నెలల్లో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అలాగే మార్చి 2027 నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను పూర్తిచేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. దక్షిణ తెలంగాణ ప్రాంతానికి సాగునీటి అవసరాలు తీర్చేందుకు ఈ ప్రాజెక్టులు కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సహా పరిసర ప్రాంతాలకు సాగునీరు అందించడంలో ఇవి ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి కావడానికి అవసరమైన నిధులు, వనరులు సమకూర్చి యుద్ధప్రాతిపదికన పనులు చేపడతామని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.909 కోట్లు, నెట్టెంపాడు ప్రాజెక్టుకు రూ.252 కోట్లు, బీమా ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, కోయిల్‌సాగర్‌కు రూ.185 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ నాలుగు ప్రాజెక్టులకు కలిపి మొత్తం రూ.1,546 కోట్లు అందించనున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయడంలో భాగంగా భూసేకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి ఆదివారం జలసౌధలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ కాలంలో ఈ ప్రాజెక్టుల పనులు ఆశించినంత వేగంగా సాగలేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.35,200 కోట్ల అంచనాలతో పరిపాలన అనుమతులు ఇచ్చినా, రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకున్నప్పటికీ ప్రాజెక్టు ప్రయోజనం రైతులకు అందలేదని అన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.55 వేల కోట్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. పంపిణీ కాలువల వ్యయం కలిపితే మొత్తం ఖర్చు రూ.80 వేల కోట్ల వరకు చేరుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే రూ.7,161 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. జూరాల ప్రాజెక్టు గరిష్ఠ నిల్వ సామర్థ్యం 11.94 టీఎంసీలు కాగా పూడిక కారణంగా అది 9 టీఎంసీలకు తగ్గిపోయిందని మంత్రి తెలిపారు. నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు వెంటనే పూడిక తొలగింపు పనులు చేపడతామని వెల్లడించారు. జూరాల నుంచి తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల నిర్మాణంలో వినియోగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన కృష్ణా నదీ జలాల్లో ఒక్క చుక్క నీటినీ వదులుకోబోమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# గల్ఫ్‌లో యుద్ధం: 52,000 మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి

**పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ నుంచి భారతీయుల తరలింపు**

**మార్చి 1 నుంచి 7 వరకు 52,000 మందికి పైగా స్వదేశానికి తరలింపు**

**ప్రయాణికుల కోసం షెడ్యూల్డ్, నాన్-షెడ్యూల్డ్ విమానాల ఏర్పాటు**

**భారతీయుల సహాయార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్లు**

**పౌరుల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని కేంద్రం స్పష్టీకరణ**



పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతం నుంచి 52,000 మందికి పైగా భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. మార్చి 1 నుంచి 7వ తేదీ మధ్య ఈ తరలింపు ప్రక్రియ విజయవంతంగా కొనసాగిందని వెల్లడించింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. స్వదేశానికి తిరిగి వచ్చిన వారిలో 32,107 మంది భారత విమానయాన సంస్థల ద్వారా, మిగిలిన వారు విదేశీ విమానాల్లో ప్రయాణించారని తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులను, ముఖ్యంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల గగనతలాన్ని పాక్షికంగా తెరవడంతో షెడ్యూల్డ్, నాన్-షెడ్యూల్డ్ విమానాలను నడిపి ప్రయాణికులను వెనక్కి తీసుకురావడం సాధ్యమైందని వివరించారు. ఇంకా గల్ఫ్‌లో ఉన్నవారిని తరలించేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని విమానాలు నడపనున్నట్లు జైస్వాల్ చెప్పారు. బాధితులు, వారి కుటుంబాల సహాయార్థం న్యూఢిల్లీలో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను, ప్రభావిత దేశాల్లోని భారత రాయబార కార్యాలయాల్లో 24/7 హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ హెల్ప్‌లైన్ల పూర్తి వివరాలను మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌ను లక్ష్యంగా చేసుకుని టెహ్రాన్‌లో జరిగిన వైమానిక దాడుల అనంతరం ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగి ఫిబ్రవరి చివర్లో పశ్చిమాసియాలో యుద్ధం చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విదేశాల్లోని భారతీయుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వారికి సహాయం అందించేందుకు స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నామని జైస్వాల్ పునరుద్ఘాటించారు.

# బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..

భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తో ఎలాంటి పరిస్థితుల్లోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గద్దె దించడానికి ఈ రెండు పార్టీలు కలుస్తాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పలువురు బీఆర్ఎస్ నేతలకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్.. రెండు పార్టీలూ తెలంగాణను, హైదరాబాద్ నగరాన్ని ఎంఐఎంకు అప్పగిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈసారి ప్రజలు బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని చూపి దేశంలో చమురు కొరత వస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ భయాందోళనలు సృష్టిస్తోందని రామచందర్ రావు మండిపడ్డారు. దేశంలో చమురు కొరత వచ్చే అవకాశమే లేదని ఆయన భరోసా ఇచ్చారు. 2014కు ముందు భారత్ కేవలం 16 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకునేదని, కానీ ప్రధాని మోదీ ముందుచూపుతో ప్రస్తుతం 47 దేశాల నుంచి కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఈ వ్యూహాత్మక ప్రణాళిక వల్లే దేశంలో ఇంధన భద్రత బలంగా ఉందని తెలిపారు. 2005లో నాటి యూపీఏ ప్రభుత్వం ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడం వల్లే ఆ దేశం మనకు చమురు సరఫరా నిలిపివేసిందని ఆయన గుర్తుచేశారు.

# రాజకీయాల్లోకి మహిళలు ముందుకు రావాలి

హైదరాబాద్, మార్చి 8 : చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మహిళా రిజర్వేషన్లు అమలులోకి రానున్న నేపథ్యంలో విద్యావంతులు, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగిన మహిళలు ఇప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో మహిళలు నిలదొక్కుకోవాలంటే రెట్టింపు కృషి చేయాల్సి ఉంటుందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ముఖ్యంగా ప్రజాప్రతినిధి వ్యవస్థలో తమ స్థానాన్ని బలపరచుకోవాలని సూచించారు. మహిళలకు నిజమైన గౌరవం రావాలంటే ఆర్థిక స్వావలంబన చాలా అవసరమని కేటీఆర్ పేర్కొన్నారు. ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడినప్పుడు మాత్రమే మహిళలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు. విద్య, ఉపాధి అవకాశాలను వినియోగించుకుని తమ కాళ్లపై తాము నిలబడాలని యువతకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని ఆయన గుర్తుచేశారు. మహిళల సాధికారత కోసం ఆ నిర్ణయం కీలకంగా మారిందన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధికి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. మహిళలు సమాజంలో సామాజిక సంపద సృష్టికర్తలుగా నిలుస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. సమాన అవకాశాలు కల్పిస్తే మహిళలు అన్ని రంగాల్లో మరింత విజయాలు సాధిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష ఉంటుంది: జాగృతి అధ్యక్షురాలు కవిత

**పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని వ్యాఖ్య**

**మహిళలను ప్రతిరోజు గౌరవించాలన్న కవిత**

**మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమం లేదన్న కవిత**

పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా సరే వారిపై వివక్ష ఉంటుందని అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. 'గివ్ హర్ స్పేస్' పేరిట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'స్టాండ్ విత్ హర్' కాదు, 'గివ్ హర్ స్పేస్' జాగృతి నినాదమని వెల్లడించారు. కేవలం మహిళా దినోత్సవం రోజే కాదని, ప్రతిరోజు మహిళని గౌరవించాలని ఆమె సూచించారు. మహిళను తండ్రి, భర్త, అన్న ఇలా అందరూ తక్కువగానే చూస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదని ఆమె పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ సాధనలోనూ వారి పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై నేరాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించిందని అన్నారు.

## ఓస్లోలో కలకలం.. అమెరికా రాయబార కార్యాలయం వద్ద భారీ పేలుడు!

**నార్వే రాజధాని ఓస్లోలోని యూఎస్ ఎంబసీ వద్ద పేలుడు**

**భారీ శబ్దంతో ఉలిక్కిపడిన స్థానికులు, ఎంబసీ సిబ్బంది**

**ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని స్పష్టం చేసిన పోలీసులు**

**ఘటనా స్థలానికి చేరుకున్న బాంబ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ బృందాలు**



నార్వే రాజధాని ఓస్లోలో తీవ్ర కలకలం రేగింది. ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయం సమీపంలో శనివారం భారీ పేలుడు సంభవించింది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో ఎంబసీ సిబ్బంది, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనతో నార్వే ప్రభుత్వం అప్రమత్తమైంది. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా దళాలు ఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈ పేలుడులో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని నార్వే పోలీసులు అధికారికంగా ధృవీకరించారు. అయితే, ఎంబసీ భవనం వెలుపల స్వల్పంగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా రాయబార కార్యాలయం చుట్టూ భారీగా బలగాలను మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికాను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగి ఉండవచ్చన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అయ్యుంటుందన్న అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. బాంబు నిర్వీర్యక దళం, ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటన కారణంగా ఓస్లోలోని పలు ప్రధాన రహదారులను తాత్కాలికంగా మూసివేశారు.



## జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సాహించాలి :ఎం ఎల్ ఏ మర్రి

వార్త మిర్రర్, మల్కాజిగిరి :ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఉద్యమకారుడు మల్కాజిగిరి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మిర్జాలగూడ డివిజన్ అంబా భవాని టెంపుల్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి మహిళా సోదరీమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం లో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నారని వారిని ప్రోత్సహించి ఇంకా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ స్త్రీలకు గౌరవం ఇచ్చినప్పుడే ఈ సమాజం బాగుపడుతుందని తెలిపారు. స్త్రీని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సునీత రాము యాదవ్. బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జగదీష్ గౌడ్, కిట్టు, నర్సింగరావు, కాటంరాజు, మల్లేష్ యాదవ్, శ్రీరాములు యాదవ్, బాచి, వెంకటయ్య, లావణ్య, జ్యోతి, పద్మ, శారద, ఉపేందర్,బాబురావు, నర్సింగ్, బైరు అనిల్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## చిన్న కొండూరు శ్రీ రామలింగేశ్వర దేవాలయాన్ని సందర్శించిన... శ్రీ మాధవ నంద స్వామి

### శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు ఎరుకల రామదాస్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయ పునరుద్ధరణ లో భాగంగా ఆలయ అభివృద్ధి పనుల గురించి ఎరుకుల రామదాస్ గౌడ్ కి తెలియజేయగా మాధవానంద ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శ్రీ మాధవానంద స్వామి వారు దేవాలయానికి రావడం జరిగింది, ఈ సందర్భంగా మాధవానంద స్వామి మాట్లాడుతూ ఈ పురాతన దేవాలయాన్ని సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నామని మంచి వాతావరణంలో దేవాలయం నిర్మాణం జరిగిందని సుమారు 150 సంవత్సరాల క్రితం కట్టబడిన ఈ దేవాలయం అని అన్నారు. దేవాలయం పునరుద్దీకరణలో భాగంగా కొన్ని ముఖ్యమైన సూచనలు సలహాలు దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎరుకుల రామదాసు గౌడ్ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కొండూరు నరసింహ శర్మ, కొండూరు మనోహర్ రావ్, కొండూరు వెంకట కిషన్ రావు, దేవాలయ ప్రధాన కార్యదర్శి దోర్నాల నరేష్ కోశాధికారి కొండూరు వికాస్ మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## డ్రగ్స్ గంజాయి రోడ్డు భద్రత పై వినూత్నంగా అవగాహన కార్యక్రమం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08

కుర్రో కుర్రో బెజవాడ కనకదుర్గమ్మ పలుకు సమ్మక్క సారక్క పలుకు శ్రీశైలం మల్లన్న పలుకు కొరివి వీరన్న పలుకు జరిగింది. చెప్తాను జరగబోయేది చెప్తాను జరుగుతున్నది చెప్తాను , కుర్రు, కొండ దేవత కుర్రు రామన్న లచ్చుమన్న సల్లంగా సూత్తూరు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్.పి.హెచ్.ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం జరిగే వారసంత సందర్భంగా కుర్రో కుర్రో అంటూ కొయ్య దొర వేషధారణలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలు గంజాయి సేవించడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని యువత వాటికి దూరంగా ఉండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకోవడం జరిగింది. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు భక్తులకు పంచుతూ ఫ్లెక్సీలు మైక్ సెట్ ద్వారా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు అలాగే మరుగున పడుతున్న జానపద కళలను కూడా కాపాడడం తన వంతు కర్తవ్యం గా భావించారు...



## అల్లీపూర్ 8వ వార్డ్ లో తడి-పొడి చెత్త అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) చిరంజీవి అల్లీపూర్ గ్రామంలో 8వ వార్డులో ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి, ప్రజలకు పొడి చెత్త, తడి చెత్త వేరు చేయడంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం వల్ల గ్రామ పారిశుధ్యం మెరుగుపడుతుందని, వ్యాధులు దరిచేరవని ఆయన వివరించారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌతమి – వెంకటేష్, ఇన్చార్జ్ గ్రామ కార్యదర్శి శ్రీహరి, 8వ వార్డు సభ్యులు అనుమల్ల రాజ్ కుమార్, కారోబార్ రాజేందర్, ఆశా వర్కర్ కవిత, గ్రామస్థులు అనుమల్ల మల్లేశం, పొట్టవత్తిని నాగభూషణం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధర తగ్గించాలని నిరసన

### సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని, సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బస్టాండ్ ఎదురుగా వంట గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్ ధరను 60 రూపాయలు కమర్షియల్ సిలిండర్ ధరను 115 రూపాయలు పెంచడం పేద మధ్య, తరగతి కుటుంబాలకు అదనపు భారమవుతుందని అన్నారు, ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ఒకవైపు అమెరికా సామ్రాజ్యవాద పొగడల వల్ల మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుంటే పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి ఇప్పుడు గ్యాస్ ధర పెంచడం ప్రజల కు అదనపు భారమని అన్నారు. దేశ సంపదను అంబానీ, ఆదాని, వంటి కార్పొరేట్లకు ధారా దత్తం చేస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు విధించే కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యవసర వస్తువుల ధరలను అదుపుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఎండి ఖయ్యూం, కందగట్ల ఆనంద్, తూర్పునూరి మల్లేశం, బోయ యాదయ్య, కల్వకుంట్ల శివ, దాసరి ప్రకాష్, బా వండ్లపల్లి స్వామి ,బత్తుల నవీన్, యాదయ్య, రాజు, ఎండి హర్ష బేగం, పాల్గొనడం జరిగింది..

# మందకృష్ణ మాదిగ గారిని విమర్శించే స్థాయి

### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం కి లేదు..

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 08

30 సంవత్సరాల క్రితం దండోర ఉద్యమం స్థాపించి ఎస్సీ కులాలలో అందరికీ సమాన వాటా దక్కాలని చెప్పి అనేక ఉద్యమాలు నడిపి చివరకు విజయం సాధించిన సందర్భంగా మన తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ ఎట్లా, 33 లక్షల ఉన్న మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ ఎట్లా అని, అలాగే పార్లమెంట్ స్థానాలలో ఒకటి కూడా మాదిగలకు ఇవ్వలేదని , నేడు రాజ్యసభకు సంబంధించిన సీట్లలో కూడా ఒక్కటి కూడా మాదిగలకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై, ఇట్టి విషయాలను జీర్ణించుకోలేని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ చెంచాలైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం లాంటి వాళ్లతో మందకృష్ణ మాదిగ పై తప్పుడువిమర్శలు చేయించడం ఎంతవరకు సమంజసమని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పత్రిక ప్రకటనలో అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్,రాజ్య సభ సీట్లలో, ఒకటి కూడా మాదిగ సామాజిక వర్గానికి ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని,ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగే దమ్ము ధైర్యం ప్రీతం కి ఉన్నదా అని మేము అడుగుతున్నాం, అలాగే మందకృష్ణ మాదిగ అన్నాగారి పోరాటల పుణ్యమే మీలాంటివారు ఈ రోజు ఇలాంటి పదవులు అనుభవిస్తున్నారన్న సంగతి ప్రీతం లాంటి వారు గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాం ఇప్పటికైనా మాదిగల ఆరాధ్య దైవమైన మందకృష్ణ మాదిగ గారిపై తప్పుడు విమర్శలు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం...

# జమాతే ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8

రంజాన్ మాసం సందర్భంగా జమాతే ఇస్లామిక్ హింద్ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ నూతన పాలకవర్గానికి ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి సన్మానం చేసిన జమాతే ఇస్లామిక్ హింద్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమాతే ఇస్లామిక్ హింద్ రూపొందించిన రంజాన్ మాసం గేటు రాయి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్,రాకేష్ నాయక్,పుర్రె శ్రీధర్,నాయకులు తురగ శ్రీధర్ ,అడ్వకేట్ మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు, తోపారపు సురేష్, కునారపు భూమేష్, జమాతే ఇస్లామిక్ హింద్ అధ్యక్షులు షంషేర్, కార్యదర్శి మహమ్మద్ నయీమ్, కోరుట్ల శాఖ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాజ్ ఖాన్, ముస్లిం సోదరులు ఇంతియాజ్, మున్ను, సోహెల్,ఆరిఫ్ ఖాన్, అబ్దుల్ ఖదీర్, నయీమ్, ముజాఫర్, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలో ఆదివారం రోజున సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళా వార్డ్ సభ్యులకు, పంచాయతీ కార్యదర్శికి, మహిళ ఉద్యోగులకి శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మన బాధ్యత అని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోదాస్ రాజేష్, వార్డ్ సభ్యులు బోదాస్ లక్ష్మి వెంకటి, సూరా మాధురి మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి రాజారెడ్డి, పల్లపు వెంకట్, బోదాస్ వెంకవ్వ రాజయ్య, బోదాస్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి దివ్య జ్యోతి, అంగన్వాడి టీచర్ బియ్యాని సుజాత, కారోబార్ జలంధర్, ఆశ వర్కర్ సుమలత, వివోఏ రోజా, మహిళా సంఘాల లీడర్స్, సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు పోతున్న 'సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రజా పాలన -ప్రగతి పాలన, 99రోజుల ప్రణాళిక, ప్రభుత్వ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష-శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి తడి చెత్త -పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత,తదితర విషయాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం లో సామజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి క్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్, వార్డు సభ్యులు పల్లెపాటి క్రిష్ణ, మహ్మద్ గాలిబీ, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి, బీట్కూరి మహేష్, వరిగంటి మానస, రామస్వామి,ఆశ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అనాధ పిల్లలకు అల్పాహారం వితరణ

### మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన - కపిల్ కుమార్ అగర్వాల్

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి


అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేసింది, దీనిలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, మహిళలు మన జీవితంలో అతిపెద్ద స్తంభం అని, దీనిని దృష్టిలో ఉంచుకుని, నేటి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇందులో సమితి అధికారులందరూ మరియు మహిళా మండలికి చెందిన దివ్య అగర్వాల్, తేజశ్రీ పాల్చం, పాకా అరుణ యాదవ్, దోమలపల్లి హిందూజా మరియు గూడూరు శ్వేత రెడ్డి పాల్గొని మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి దినోత్సవాన్ని జరుపుకున్నారు



## హైదరాబాద్ రైతు మేళాలో పాల్గొన్న జగిత్యాల రైతులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8

హైదరాబాద్ రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం లో ఏర్పాటు చేసిన రైతు మేళాలో పాల్గొనటానికి జగిత్యాల జిల్లా పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో రాయికల్ మండలం అల్లీపూర్, కిష్టంపేట, జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట, పొలాస గ్రామాల నుండి సుమారు 55 మంది రైతులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డా. కే రాజేష్, ఐ. తిరుపతి, బి.శ్రీ లక్ష్మి, వై.స్వాతి, దివ్య, గుల్లపేట ఎఫ్ పి ఓ చైర్మన్ ధమ్మ గంగారెడ్డి సి ఈ ఓ నాగిరెడ్డి అనిల్ కుమార్, అల్లీపూర్ ఎఫ్ పి ఓ డైరెక్టర్ తిరుమల శంకర్, సి ఈ ఓ కొల్లూరి రాకేష్,వార్డ్ మెంబర్ అత్తినేని వనిత, రైతు నాయకులు బొంతల ఆదిరెడ్డి, ఏబూసి గంగారెడ్డి, తిరుమల గంగారెడ్డి, జవ్వాజి రాజేశం, మోరపు లక్ష్మరెడ్డి, చల్లగరిగే తిరుపతి, కట్ట రాజేష్ లు నాయకత్వం వహించారు.



## ఘనంగా శ్రీ శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షిక మహోత్సవాలు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 8 : మానికేశ్వరి నగర్ బస్తీలోని శ్రీ శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షిక మహోత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షులు వడ్డెర ఓబన్న ఆధ్వర్యంలో, ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గండికోట కుమార్ సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దేవాలయ అభివృద్ధి కోసం సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ జి. కుమార్, సలహాదారులు జి. సత్తయ్య, టెంపుల్ అడ్వైజర్ జి. రమేష్, జి. గిరి, ఉపాధ్యక్షులు జి. సాయికిరణ్, కార్యదర్శి జి. శ్రీనివాస్తో పాటు భక్తులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.



## ఆపదలో ఉన్న మిత్రునికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 8

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పెండెల రాజేష్ కు ఒక నెల రోజుల నుండి రెండు కిడ్నీలు ఫెయిల్ అవడంతో పూర్తి ఆరోగ్యం క్షీణించింది. తమ మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకొని 2008 – 2009 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) రాయికల్ మిత్రులు అందరూ కలిసి 92 వేల రూపాయలు ఆర్థిక సహాయశీ చేయడం జరిగింది.



## సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచిన శాన్వి సాగర్ ను అభినందించిన

### దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

మాల్ వార్త మిర్రర్ ప్రతినిధి

మాల్ కొండపై శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక దేవరకొండ శాసనసభ్యులు నాయక్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచిన సాన్విసాగర్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు దేవరకొండ డివిజన్ కు గోడుకొండ్ల గ్రామానికి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తెచ్చిన సాన్విసాగర్ ను అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోడుకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య, చింతపల్లి మండల మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, సాన్వి సాగర్ తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పీఆర్ఎస్ఐ హైదరాబాద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 8: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని హైదరాబాద్లోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంబంధాల నిపుణులు, మహిళా నాయకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అకాడెమిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. పుష్ప చక్రపాణి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారతకు హైదరాబాద్ చాప్టర్ తీసుకుంటున్న చర్యలను ఆమె అభినందించారు.1908లో అమెరికాలో మహిళా కార్మికుల ఉద్యమం నుంచే మహిళా దినోత్సవానికి ఆరంభమైందని, అనంతరం ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8ను అధికారికంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించిందని వివరించారు.మహిళలకు సంబంధించిన కార్యక్రమాల్లో పురుషుల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని ప్రొఫెసర్ పుష్ప పేర్కొన్నారు. మహిళలు లేకుండా సమాజం కొనసాగలేదని, విద్య హక్కును ప్రాధాన్యంగా తీసుకుంటేనే అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలమని ఆమె సూచించారు. కార్యాలయాల్లో మహిళల రక్షణ కోసం అమలులోకి వచ్చిన "పనిస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కారం చట్టం 2013 (పోష్ చట్టం)" ప్రాముఖ్యతను కూడా ఆమె వివరించారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న అంతర్జాతీయ యోగా శిక్షకురాలు, కళాకృతి యోగా సంస్థ వ్యవస్థాపకురాలు యశస్విని మహిళల పాత్ర కుటుంబం మరియు సమాజంలో ఎంతో కీలకమని అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యంత అవసరమని, రోజూ యోగా సాధన చేయాలని సూచించారు. ఉదయం లేవగానే ఇంటి పనుల్లో పడకుండా స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తూ శరీరానికి, మనసుకు శాంతినిచ్చే కార్యక్రమాలతో రోజును ప్రారంభించాలని ఆమె సూచించారు.మరో ప్రత్యేక అతిథి, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత మరియు ప్రముఖ క్యారమ్ క్రీడాకారిణి డాక్టర్ షేక్ హుస్నా సమీర తన విజయ ప్రయాణాన్ని పంచుకున్నారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో పెంచిన తన తల్లే తన విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. తాను కేవలం తల్లి కుమార్తె మాత్రమే కాకుండా భారతదేశపు కుమార్తె అని పేర్కొంటూ, మహిళలు తమ పిల్లల్లో వ్యక్తిగత గుర్తింపుకంటే దేశభక్తి, బాధ్యతాభావం పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పీఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ యాదగిరి కంభంపాటి మాట్లాడుతూ... మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళల సాధికారత, వృత్తి పరమైన అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను నిర్వహించడం తమకు గర్వకారణమని తెలిపారు.మహిళా విభాగం కన్వీనర్ మరియు సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకురాలు అపర్ణ రాజహంస మాట్లాడుతూ.. ప్రజాసంబంధాల విద్యా కార్యక్రమాలను అందిస్తూ విద్యార్థినులకు ప్రయోజనం చేకూరేలా పీఆర్ఎస్ఐ కార్యక్రమాలకు తమ సంస్థ ఎప్పుడూ మద్దతు ఇస్తోందని చెప్పారు.పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ చాప్టర్ కార్యదర్శి రాజేష్ కల్యాణ, మహిళా విభాగం సహ కన్వీనర్ డాక్టర్ అనురాధ మెడా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను పరిచయం చేశారు.ఈ సందర్భంగా పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ జర్నల్ సంపాదకులు వై. బాబ్జీ మాట్లాడుతూ ..మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన చాప్టర్ నాయకత్వాన్ని అభినందించారు. 2002లో తాను చైర్మన్గా ఉన్న సమయంలోనే హైదరాబాద్ చాప్టర్లో ప్రత్యేక మహిళా విభాగం ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముందుకు తెచ్చినట్లు తెలిపారు.స్వంత రాజ్యాంగంతో మహిళా విభాగాన్ని కలిగి ఉన్న ఏకైక చాప్టర్గా హైదరాబాద్ చాప్టర్ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జే. చెన్నయ్య, పి. మోహన్ రావు, వి. మధుసూదన్, ఎస్. సరస్వతి, ఎస్. సుజాత, గీత మల్లికార్జునన్, కొంపెల్ల శర్మ, హజీరా తదితరులు, మహిళా ప్రజాసంబంధ నిపుణులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆర్పీఐ (భీమ్ రావ్ అంబేద్కర్) రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం..

### .....మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్గా బి.ఎన్. రత్న నియామకం





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 8 : ఆర్పీఐ (భీమ్ రావ్ అంబేద్కర్) పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు జి. రామాదేవి, ఎస్. రాణిలను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ బి.ఎన్. రత్నను మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షునిగా పుట్టపాక శ్యామ్ సుందర్ రావు, ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా బానోతు రవి నాయక్ను నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళల సాధికారత కోసం విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. 1952లో హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళలకు సమాన హక్కులు కల్పించాలని అంబేద్కర్ ప్రయత్నించినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఆమోదించలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా లేకపోవడం వల్ల అగ్రవర్ణ మహిళలకే ఎక్కువ ప్రయోజనం కలిగే అవకాశం ఉందని విమర్శించారు. పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు మహిళలకు సముచిత రిజర్వేషన్లు కల్పించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా మహిళలకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో కూడా 50 శాతం సీట్లు కేటాయించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలు తమ హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఆర్పీఐ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర–తెలంగాణ ఇన్చార్జ్ డాక్టర్ మేజర్ చంద్రకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఏజాజ్ హుస్సేని, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, ప్రధాన కార్యదర్శి తొంట బాబు, ఎస్టీ విభాగం అధ్యక్షులు కైలాష్ నాయక్, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ అలిగా జీవన్, పార్టీ కార్యాలయ కార్యదర్శి బోయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 6,6,6,6,6,6 సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు





రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ–ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ–ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూ% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్.సాధారణంగా టీ20 క్రికెట్లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్ను మెహరూబ్ సిక్సర్తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్గా మలిచాడు. ఈ ఓవర్లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్మెన్లు ముఖ్యపాత్ర పోషించారు. ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 46 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అత్యధికంగా 65 పరుగులు చేసి ఇన్నింగ్స్కు స్థిరత్వం అందించాడు. చివరిలో బ్యాటింగ్కు వచ్చిన మెహరూబ్ హసన్ కేవలం 18 బంతుల్లోనే 6 సిక్సర్ల సాయంతో అజేయంగా 48 పరుగులు చేసి భారత బౌలర్లను చిత్తుచేశాడు. బంగ్లాదేశ్ బ్యాట్స్మెన్ల ధాటికి భారత బౌలర్లు చాలా ఖరీదైన ప్రదర్శన ఇచ్చారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు (ఎకానమీ 16.50), వైశాఖ్ విజయ్ కుమార్ 4 ఓవర్లలో 51 పరుగులు, రమన్దీప్ సింగ్ 2 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకున్నారు. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినప్పటికీ, అతను కూడా 9.75 ఎకానమీతో 4 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చాడు.6,6,6,6,6,6%ొ%సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ–ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూ% జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ–ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూ% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్. సాధారణంగా టీ20 క్రికెట్లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్ను మెహరూబ్ సిక్సర్తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్గా మలిచాడు. ఈ ఓవర్లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్మెన్లు ముఖ్యపాత్ర పోషించారు.ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 46 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అత్యధికంగా 65 పరుగులు చేసి ఇన్నింగ్స్కు స్థిరత్వం అందించాడు. చివరిలో బ్యాటింగ్కు వచ్చిన మెహరూబ్ హసన్ కేవలం 18 బంతుల్లోనే 6 సిక్సర్ల సాయంతో అజేయంగా 48 పరుగులు చేసి భారత బౌలర్లను చిత్తుచేశాడు. బంగ్లాదేశ్ బ్యాట్స్మెన్ల ధాటికి భారత బౌలర్లు చాలా ఖరీదైన ప్రదర్శన ఇచ్చారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు (ఎకానమీ 16.50), వైశాఖ్ విజయ్ కుమార్ 4 ఓవర్లలో 51 పరుగులు, రమన్దీప్ సింగ్ 2 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకున్నారు. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినప్పటికీ, అతను కూడా 9.75 ఎకానమీతో 4 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చాడు.